క్లుప్తంగా

నేడు గుంతచీపాడులో వైద్య శిబిరం

చాపాడు: మండల పరిధిలోని గుంతచీపాడు, విశ్వనాథపురం గ్రామాల్లో గురువారం ఫ్యామిలీ డాక్టర్ వైద్య శిబిరం నిర్వహించను న్నట్లు మండల వైద్యాధికారి డా. రాజేష్‌కు మార్ తెలిపారు. ఆయా గ్రామాల్లో ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకూ వైద్య శిబిరం నిర్వహించి ప్రజలందరికీ అన్ని వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మం దులు పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ అవకా శాన్ని ఆయా గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి కోరారు.

ఉత్సాహంగా బండలాగుడు పోటీలు



ఎద్దుల పందాలను ప్రారంభిస్తున్న నాగార్జునరెడ్డి

పోరుమామిళ్ల: మండలంలోని చల్లగిరిగెల శ్రీరామనవమి నవరాత్రుల ఉత్సవాల సంద ర్భంగా బుధవారం నిర్వహించిన బండ లాగుడు పోటీలను పంచాయతీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్ రాష్ట్ర సలహాదారు నాగార్జు నరెడ్డి ప్రారంభించారు. పోటీల్లో ప్రొద్దుటూ రుకు చెందిన ద్వారకచర్ల గురివిరెడ్డి ఎద్దులు ప్రథమస్థానంలో నిలచి రూ.80 వేలు గెలు చుకున్నాయి. బాపట్ల జిల్లా పల్లికురవ గ్రామా నికి చెందిన వీరాస్వామి చౌదరి ఎద్దులు రెం డవ స్థానంలో నిలచి రూ. 50 వేలు గెలుచుకు న్నాయి. బేస్తవారిపేట మండలం జేసీఅగ్రహా రంకు చెందిన నాగ శివశంకర్‌కు చెందిన ఎద్దులు తృతీయ స్థానంలో నిలచి రూ. 25 వేలు గెలుచుకున్నాయి.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

అట్లూరు: రోడ్డు ప్రమాదంలో అట్లూరు మం డలం ఆకుతోటపల్లె గ్రామానికి చెందిన సిద్దవ టం శేషారెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. స్థాని కుల వివరాల మేరకు.. శేషారెడ్డి ద్విచక్ర వాహ నంపై బద్వేలుకు వెళుతుండగా సగిలేరు వంతె నపై ఆటో అడ్డురావడంతో అదుపు తప్పి కింద పడ్డాడు. దీంతో తలకు బలమైన గాయం కావ డంతో 108 వాహనంలో కడప రిమ్స్‌కు తరలించినట్లు బంధువులు తెలిపారు.

మాజీ సర్పంచ్‌కు నివాళి

పోరుమామిళ్ల: దివంగత మాజీ సర్పంచ్ పోతి రెడ్డి తిప్పారెడ్డి 34వ వర్ధంతి సందర్భంగా బుధ వారం పీఆర్‌ఆర్‌డీ రాష్ట్ర సలహాదారు నాగార్జు నరెడ్డి ఆయన చిత్రపటానికి ఘన నివాళి అరి ్పంచారు. ఈ సందర్భంగా నాగార్జునరెడ్డి మాట్లాడుతూ తిప్పారెడ్డి పోరుమామిళ్ల సర్పం చ్‌గా, జిల్లా బోర్డు మెంబర్‌గా పని చేశారని తెలిపారు. నిజాయితీగా పని చేసి ప్రజాప్రతిని ధిగా ఆయనకు మంచి పేరు తెచ్చుకున్నారని కొనియాడారు.

అనాథ మృతదేహానికి అంత్యక్రియలు



అంత్యక్రియలు నిర్వహిస్తున్న రామకృష్ణారెడ్డి

కాశినాయన: అనాథ యువకుడికి అంత్యక్రి యలు నిర్వహించి మానవత్వాన్ని చాటుకు న్నారు వివేకానంద ఫౌండేషన్ వ్యవస్థపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి. రెండు నెలల క్రితం ఓ యువకుడు జ్యోతిక్షేత్రానికి వచ్చాడు. బుధ వారం ఉదయం మిద్దె ఎక్కుతుండగా ఫిట్స్ కిందపడి ఆ యువకుడు గాయపడ్డాడు. స్థానికులు 108 వాహనానికి సమాచారం ఇచ్చి పోరుమామిళ్ల ప్రభుత్వాసుపత్రికి తీసుకెళుతుం డగా మార్గమధ్యంలో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు విచారించి అనాథ అని గుర్తించి రామకృష్ణారెడ్డికి సమాచా రమిచ్చారు. రామకృష్ణారెడ్డి తన మిత్రుడైన మున్నెల్లి ప్రతాప్‌తో కలసి అంత్యక్రియలు నిర్వహించారు. అనాథ మృతదేహాలకు అం తిమ సంస్కారం చేస్తున్న రామకృష్ణారెడ్డిని స్థానికులు అభినందించారు.

స్వేచ్ఛగా ఓటుహక్కు వినియోగించుకోండి



కవాతు నిర్వహిస్తున్న కేంద్ర సాయుధ బలగాలు

గోపవరం: త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రతిఒక్కరూ స్వేచ్ఛగా ఓటుహక్కు వినియోగించుకోవాలని రూరల్ సీఐ విక్రమ సింహ పేర్కొన్నారు. బుధవారం రూరల్ ఎస్‌ఐ రవికుమార్‌తో కలిసి కేంద్ర బలగాలతో మండలంలోని సమస్యాత్మక గ్రామాల్లో పర్య టించారు. పి.పి.కుంట, రాచాయపేట, ఎస్.రా మాపురం, బ్రాహ్మణపల్లె, బెడుసుపల్లె, పెద్దగోపవరం, శ్రీనివాసపురం గ్రామాల్లో కవాతు నిర్వహించి ప్రజలకు ఎన్నికల సమ యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగా హన కల్పించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావర ణంలో ఎన్నికలకు సహకరించాలన్నారు. ప్రలోభాలకు గురికావద్దని సూచించారు.

నేత్రపర్వం.. సీతారాముల కల్యాణం



ప్రొద్దుటూరు: ముత్యాల తలంబ్రాలను తలపైపెట్టుకుని ఊరేగింపుగా వస్తున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి



పోరుమామిళ్ల: చల్లగిరిగెల పట్టాభి రామస్వామి దేవస్థానంలో ఎమ్మెల్సీ గోవిందరెడ్డి దంపతులు, ఎమ్మెల్యే డాక్టర్ సుధ, నాయకులు



దువ్వూరు: కోదండరామస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి



చాపాడు: కోలాటం ఆడుతున్న యువతులు

ప్రొద్దుటూరు: కోనేటి కాలువ వీధిలోని కోదండరామ స్వామి ఆలయంలో శ్రీరామనవమి వేడుకలు బుధ వారం ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నాయ కుడు మోడం సందీప్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో విజయనగరం వీధిలోని వారి స్వగృహం నుంచి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి ముత్రాల తలం బ్రాలను తలపై పెట్టుకుని ఊరేగింపుగా కోదండరామ స్వామి ఆలయానికి తీసుకువచ్చారు. స్వామివారి ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. సీతారామ ఉత్సవ మూర్తులను సుందరంగా అలంకరించి వేదపండితులు మంత్రోచ్చారణతో కల్యాణోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు వరి కూటి ఓబుళరెడ్డి, పాతకోట వంశీధర్‌రెడ్డి, భూమిరెడ్డి వంశీధర్‌రెడ్డి, ఆలయ కమిటీ మెంబర్లు సుబ్బరా యుడు, వర్రా మధు, రెడ్డయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు కసిరెడ్డి వినోద్, గుమ్మళ్ల పద్మ, సుబ్బారావు, 30వ వార్డు ఇన్‌చార్జి మీగడ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రమణమ్మ పాల్గొన్నారు. వసం తపేటలోని శ్రీకోదండరామస్వామి ఆలయంలో నిర్వ హించిన సీతారాముల కల్యాణోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

– 10వ వార్డు పరిధిలోని చౌడేశ్వరినగర్‌లో ఉన్న రామాలయంలో సీతారాముల కల్యాణోత్సవం ఘనం గా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో కౌన్సిలర్ గరిశపాటి లక్ష్మీదేవి, తొగటవీరక్షత్రియ సంఘం జిల్లా అధ్యక్షుడు బండారు సత్యనారాయణ, 11వ వార్డు ఇన్‌చార్జి కసి రెడ్డి మహేశ్వరరెడ్డి, చవ్వా శ్రీను పాల్గొన్నారు. అనం తరం బంగారు మునిరెడ్డిని ఘనంగా సత్కరించారు.

ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు

చాపాడు: మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో బుధ వారం శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. మండల పరిధిలోని చాపాడు, సిద్దారెడ్డిపల్లె, పల్లవోలు, నాగాయపల్లె, విశ్వనాథపురం, గుంత చీపాడు, చియ్యపాడు, లక్ష్మీపేట, శ్రీరాములపేట తదితర గ్రామాలలోని రామాలయాల్లో శ్రీరామ నవమి పండుగ ఘనంగా జరుపుకున్నారు. ఈ సంద ర్భంగా సీతారాముల కళ్యాణ వేడుకలు వైభవంగా నిర్వహించారు. మండల కేంద్రమైన చాపాడులో సీతా రామ లక్ష్మణ వేషధారణల్లో చిన్నారులు, కోలాట నృ త్యంలో యువతులు ఆకట్టుకున్నారు.

కన్నుల పండువగా సీతారాముల కల్యాణం

ప్రొద్దుటూరు కల్చరల్: స్థానిక అగస్త్యేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో ఉదయం 11.30 గంటలకు మి. థునలగ్నంలో సీతారాముల కల్యాణోత్సవాన్ని వేద పండితుల మంత్రోచ్చారణలతో మంగళవాయిదాల మధ్య, ముత్యాల తలంబ్రాలతో అత్యంత వైభవంగా నిర్వహించారు. పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు. అలాగే మెయిన్ బజార్‌లోని శ్రీఆత్మారామస్వామి ఆలయంలో సీతారాములు, లక్ష్మణుడు, ఆంజనేయస్వామి విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేసి అలంకరణ చేశారు. సీతారాముల విగ్ర హాలను ప్రత్యేకంగా అలంకరించి కల్యాణవేదికపై ఆశీ నులను చేసి కన్నుల పండువగా కల్యాణోత్సవం చేశారు. దేవాంగపేటలోని కోదండ రామస్వామి ఆల యంలో సీతారాముల కల్యాణోత్సవాన్ని కన్నుల పం డువగా నిర్వహించారు. సాయంత్రం సీతారాముల గ్రామోత్సవాన్ని వైభవంగా జరిపారు. అలాగే పట్టణం లోని వసంతపేట, రామేశ్వరం, కేకేస్ట్రీట్‌తో పాటు పలు రామాలయాల్లో శ్రీరామ నవమి వేడుకలను నిర్వహించారు.

సీతారాముల కల్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

పోరుమామిళ్ల: మండలంలోని చల్లగిరిగెల శ్రీ పట్టాభి రామస్వామి దేవస్థానంలో శ్రీరామనవమి సందర్భం గా సీతారాముల కల్యాణాన్ని ఘనంగా బుధవారం నిర్వహించారు. ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి దంప తులు, ఎమ్మెల్యే డాక్టర్ సుధ సీతారాములను దర్శిం చుకొని, సీతారాముల కల్యాణంలో పాల్గొన్నారు. అం తకు ముందుగా రంగసముద్రం పంచాయతీ రెడ్డినగ ర్‌లో నూతనంగా నిర్మించిన వరసిద్ధి వినాయక శ్రీ కోదండరామస్వామి దేవస్థానంలో ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి దంపతులు, కుమారుడు ఆదిత్యారెడ్డి, ఫుడ్ కమిషన్ రాష్ట్ర చైర్మన్ చిత్తా విజయప్రతాప్‌రెడ్డి, నియోజకవర్గ బూతు కన్వీనర్ల సమన్వయకర్త కల్లూరు రమణారెడ్డి, వైస్ ఎంపీపీ సీఎం బాషా, సర్పంచ్ రవిప్రకాష్‌రెడ్డి సీతారాములను దర్శించుకొని పూజలు, అభిషేకం జరిపారు. కార్యక్రమంలో ఎంపీ టీసీ ఇస్సాక్, యువజన విభాగంనేత గిరిప్రణీత్‌రెడ్డి, జిల్లా విద్యార్థి విభాగం నాయకుడు సాయి నారాయణ రెడ్డి, నాయకులు రాళ్లపల్లె నరసింహులు, గురయ్య, కృష్ణారెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

కల్యాణం.. కమనీయం

రాజుపాళెం: మండలంలోని టంగుటూరు గ్రామంలో బుధవారం సీతారాముల కల్యాణం అంగరంగ వైభ వంగా జరిగింది. ఈ కల్యాణంలో రమేష్‌రెడ్డి, కృష్ణ వేణమ్మ దంపతులు కూర్చొని వేదపండితుల మం త్రోచ్చారణల మధ్య కల్యాణోత్సవాన్ని నిర్వహిం చారు. కాచన వెంకటసుబ్బారెడ్డి, శంకరమ్మ, సుభాష్ రెడ్డి, శేఖర్‌రెడ్డి, భక్తుల సహకారంతో కల్యాణం అనం తరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సాయంత్రం ఉత్సవ విగ్రహాల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. అలాగే తొండలదిన్నె గ్రామంలోని రామాలయంలో సీతారాముల కల్యా ణాన్ని కన్నులపండువగా నిర్వహించారు. కార్యక్రమం లో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్, గ్రామ నాయ కుడు గుద్దేటి రాజారాంరెడ్డి, మార్కెట్ యార్డు కమిటీ మాజీ డైరెక్టర్ కొండారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు రామచంద్రారెడ్డి, వెంకటరామిరెడ్డి, జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు.

రాజుపాళెంలో..

శ్రీరామనవమిని పురస్కరించుకుని రాజుపాళెం లోని కోదండరామాలయంలో బుధవారం పానకం , వడపప్పు భక్తులకు పంపిణీ చేశారు. ఆలయ ధర్మకర్త సుంకు రామకృష్ణయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం మహిళలు బెల్లం, బేడలను ఆలయంలోకి తీసుకొచ్చారు. అనంతరం వాటికి పూజలు చేసి భక్తులకు పంపిణీ చేశారు. గురువారం రాత్రి స్వాములకు ప్రత్యేక పూజలు అనంతరం సీతారాములను శుక్రవారం తెల్లవారుజాము వరకు ఊరేగించనున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రామకృ ష్ణయ్య భక్తులను కోరారు.

రమణీయం.. రాములోరి కల్యాణం

బద్వేలు అర్బన్ : శ్రీరామనవమి పండుగను బుధవారం పట్టణంలో అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా జరుపుకున్నారు. పట్టణంలోని గాండ్లవీధి కోదండరామస్వామి ఆలయం, అమ్మవారిశాల వీధిలోని రామాలయం, అబ్బరాతివీధిలోని కోదండ రామాలయం, సురేంద్రనగర్ పట్టాభిరామాలయం, శ్రీకృష్ణదేవరాయనగర్‌లోని రామమందిరం, రాజుగా రివీధిలోని అభయాంజనేయస్వామి ఆలయం, ఆంజ నేయనగర్‌లోని ఆంజనేయస్వామి ఆలయం, బీఎస్ఎ న్ఎల్ కార్యాలయం సమీపంలోని సీతారామచంద్ర స్వామి ఆలయం, మడకలవారిపల్లెలోని రామాల యాల్లో తెల్లవారుజాము నుంచే ప్రత్యేక పూజలు నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో హాజర య్యారు. అలాగే స్థానిక బీఎస్ఎన్ఎల్ కార్యాలయం వద్ద గల రామాలయంలో, గాండ్ల వీధిలోని కోదండ రామస్వామి ఆలయం, సురేంద్రనగర్‌లోని పట్టాభిరా మాలయం, అబ్బరాతివీధిలోని కోదండ రామా లయం, మడకలవారిపల్లెలోని రామాలయాలలో కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు.

ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

కాశినాయన: మండలంలోని అన్ని గ్రామాల్లో బుధవారం శ్రీరామనవమి పండుగను ఘనంగా జరు పుకున్నారు. గ్రామాల్లోని రామాలయాల్లో సీతారా ముల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కల్యాణంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు మధ్యాహ్నం అన్న దాన నిర్వహించారు.

దువ్వూరు మండలంలో..

దువ్వూరు: మండలంలో పలు గ్రామాల్లో శ్రీరామన వమి పండుగ సందర్భంగా సీతాముల కల్యాణో త్సవం ఘనంగా నిర్వహించారు. బుధవారం దువ్వూ రులోని రామాలయంలో సీతారాముల కల్యాణో త్సవం నిర్వహించారు. పాత దువ్వూరులోని కోదం డరామస్వామి ఆలయంలో జరిగిన నవమి వేడుకల్లో ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి పాల్గొని స్వామిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలు అం దించారు. పెద్దజొన్నవరంలో జరిగిన శ్రీరామనవమి వేడుకల్లో గ్రామస్తుల ఆహ్వానం మేరకు విశాఖ శారద పీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర స్వామి పాల్గొని సీతారాముల కల్యాణోత్సవం తిలకించారు.

గోపవరం మండలంలో..

గోపవరం: శ్రీరామనవమి పండుగను పురస్కరిం చుకుని మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లోని కోదం డరామస్వామి ఆలయాల్లో బుధవారం ప్రజలు ఘనం గా పూజలు నిర్వహించారు. ఉదయం నుంచే ఆల యాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి వడపప్పు, పానకం పంచిపెట్టారు.

కమనీయం.. కల్యాణం

బి.కోడూరు: శ్రీరామనవమి సందర్భంగా సీతారా ముల కల్యాణాన్ని బుధవారం కన్నుల పండుగగా నిర్వహించారు. మండలంలోని మున్నెల్లి, పాయల కుంట్ల, మేకవారిపల్లె గ్రామాల్లో శ్రీరామనవమి సంద ర్భంగా వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ సీతారాముల కల్యాణం నిర్వహించారు.

మైదుకూరులో..

మైదుకూరు: మైదుకూరులో బుధవారం శ్రీరామన వమి వేడుకలను వాడవాడలా ఘనంగా నిర్వహిం చారు. పట్టణంలోని పాత ఊరు శ్రీరామ్‌నగర్, గాంధీ నగర్, నంద్యాల రోడ్డు, కడప రోడ్డులో ఉన్న రామా లయాల్లో శ్రీరామనవమి సందర్భంగా ప్రత్యేక పూజలను నిర్వహించారు. మధ్యాహ్నం సీతారాముల కల్యాణోత్సవాన్ని నిర్వహించారు. పలుచోట్ల అన్న దాన కార్యక్రమాలు, పానకం, వడపప్పు పంపిణీ చేశారు. స్థానిక అమ్మవారిశాలలో ఆర్యవైశ్యసభ ఆధ్వ ర్యంలో జరిగిన శ్రీరామనవమి వేడుకల్లో ఎమ్మెల్యే శెట్టి పల్లె రఘురామిరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆయనకు ఆర్యవైశ్య సభ అధ్యక్షుడు సూరిశెట్టి ప్రసాద్, కోశాధికారి ప్రసాద్ తీర్థ ప్రసాదాలు అందించారు.

బ్రహ్మంగారిమఠం మండలంలో..

బ్రహ్మంగారిమఠం: శ్రీరామ నవమి సందర్భంగా బుధవారం మండలంలోని పలుగ్రామాల్లో నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చెంచయ్యగారిప ల్లెలో ఎంపీపీ సి.వీరనారాయణరెడ్డి ఆధ్వర్యంలో గ్రామపెద్దలు సీతారాముల కల్యాణం నిర్వహించారు. మల్లేపల్లె, గంగిరెడ్డిపల్లె, కందిమల్లాయపల్లె, నరసన్న పల్లె, చౌదరవారిపల్లెతో పాటు పలు గ్రామాల్లో సీతా రాముల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు.మం డల పార్టీ అధ్యక్షుడు రత్నకుమార్‌యాదవ్, మాజీ సిం గిల్ విండో అధ్యక్షుడు నాగేశ్వర్‌రెడ్డి, ఉపసర్పంచ్ కొం డారెడ్డి, పోతులూరయ్య పాల్గొన్నారు.



ప్రొద్దుటూరు కల్చరల్: కల్యాణోత్సవం నిర్వహిస్తున్న వేదపండితులు



రాజుపాళెం: టంగుటూరులో సీతారాముల కల్యాణంలో పాల్గొన్న భక్తులు



నరసాపురంలో సీతారాముల కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు



బద్వేలు అర్బన్: సీతారాముల కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు



గోపవరం: సీతారాముల కల్యాణంలో పాల్గొన్న భక్తులు



పాయలకుంట్లలో సీతారాముల కల్యాణం నిర్వహిస్తున్న వేదపండితులు

చలివేంద్రం ప్రారంభం



మజ్జిగ పంపిణీ చేస్తున్న నిర్వాహకులు

ప్రొద్దుటూరు: స్థానిక వసంతపేటలో బుశెట్టి కల్యాణ మండపం వద్ద బుశెట్టి ధనలక్షుమ్మ శ్రీరాములు చారిటబుల్ ట్రస్టు, బుశెట్టి జూవెలరీస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బుధవారం బుశెట్టి గోపీనాథ్ ప్రారంభించారు. శ్రీరామనవమి సంద ర్భంగా వడపప్పు, పానకం పంపిణీ చేశారు. అయన మాట్లాడుతూ ప్రతి వేసవిలో చలివేంద్రం ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శూలం శివప్రసాద్, మేనేజర్ రమణ, కొండయ్య పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు కల్చరల్: స్థానిక శివాలయం సమీపం లోని నందిని క్లాత్ మార్కెట్ వద్ద పద్మశాలి అభ్యు దయ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కూలిం గ్ వాటర్ చలివేంద్రాన్ని బుధవారం రోటరీ గవ ర్నర్, సీఏ సాధు గోపాలకృష్ణ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ సంఘం ఆధ్వర్యంలో చలివేం ద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. మజ్జిగ, పానకం, వడపప్పు పంపిణీ చేశారు. పద్మశాలి అభ్యుదయ సంఘం అధ్యక్షుడు వద్ది నర సింహులు, వర్కింగ్ ప్రెసిడెంట్ సాధు అశోక్, చెన్నా వెంకట చంద్రబాబు, ప్రధాన కార్యదర్శి వద్ది నాగరా జు, కోశాధికారి అవ్వారు శ్రీనివాసులు, భోగా ఆనం ద్, పోలంకి వరదరాజులు, నాగమళ్ల శంకర్, నందం రామయ్య, జింకా సుబ్రహ్మణ్యం, రమేష్, నందం కుమార్, శ్రీనివాసులు, శ్రీను, సంజీవ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ పరామర్శ

కలసపాడు: మండలంలోని మామిళ్లపల్లెకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు, సింగిల్‌విండో అధ్య క్షులు పెద్దిరెడ్డి పురుషోత్తంరెడ్డి కుడికాలి గాయమైం ది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ డీసీ గోవింద రెడ్డి, వైఎస్సార్‌సీపీ యువ నాయకులు దేవసాని ఆదిత్యరెడ్డి బుధవారం పురుషోత్తంరెడ్డిని పరామ ర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్ర మంలో వైఎస్సార్‌సీపీ నాయకులు అంకన గురి విరెడ్డి, సూదా రామకృష్ణారెడ్డి, సుదర్శన్, నారా యణయాదవ్, చిత్తారాజశేఖర్‌రెడ్డి, పులివీరారెడ్డి, సింగరయ్య తదితరులు పాల్గొన్నారు.

అసత్య ప్రచారం చేస్తే చర్యలు



ఎస్‌ఐ ఆర్‌వీ కొండారెడ్డి

చాపాడు: సార్వ త్రిక ఎన్నికల నేప థ్యంలో ప్రజలను రెచ్చగొట్టేలా అసత్య ప్రచారాలు చేసినా, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టినా కఠిన చర్యలు తప్పవని ఎస్‌ఐ కొండారెడ్డి హెచ్చరించారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో బుధ వారం విలేకరుల సమావేశంలో ఎస్‌ఐ మాట్లా డుతూ వాట్సాప్ గ్రూప్‌ల్లో అడ్మిన్లుగా ఉన్న వారు జాగ్రత్తగా వ్యవహరించాలని సూచిం చారు. రాజకీయ పార్టీల నాయకులను కించప రిచే విధంగా పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు. రాజకీయ పార్టీలకు చెందిన సోషల్ మీడియా కన్వీనర్లు నిబంధనలకు లోబడి వ్యవమరించా లని, రోజువారీ సమాచారాన్ని అందించాలని ఎస్‌ఐ తెలిపారు.

అప్రమత్తతే.. శ్రీరామరక్ష



గ్యాస్ లీకేజీ మంటలను ఆర్పే విధానంపై అవగాహన కల్పిస్తున్న ఫైర్ సిబ్బంది

ప్రొద్దుటూరు క్రైం: వంట గ్యాస్ వినియోగంపై కనీస అవగాహన కలిగి ఉండాలని, అప్రమత్తతే శ్రీరామ రక్ష అని సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి రఘునాథ్ అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా బుధవారం మోడంపల్లెలోని మహిళలకు ఎల్‌పీజీ గ్యాస్ ప్రమాదాలపై అవగాహన కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్నిమా పక అధికారి మాట్లాడుతూ వంట గదిలో గ్యాస్ లీక్ అయినట్లు అనిపిస్తే ఇంట్లో ఎలక్ట్రికల్ స్విచ్‌లను ఆఫ్, ఆన్ చేయవద్దని సూచించారు. గ్యాస్ బయ టికి పోవడానికి వీలుగా కిటికీ తలుపులను నెమ్మ దిగా తెరవాలని తెలిపారు. అదనపు గ్యాస్ సిలిం డర్ ఉంటే దానిని వంట గదిలో కాకుండా బయట ఉంచాలన్నారు. వంట చేయడం పూర్తి అయిన వెం టనే రెగ్యులేటర్ ఆఫ్ చేయాలని సూచించారు.

జాగ్రత్తలు పాటిస్తే అగ్నిప్రమాదాలు దూరం

బద్వేలు అర్బన్: జాగ్రత్తలు పాటిస్తే అగ్ని ప్రమాదా లను దూరం చేయవచ్చని ఇన్‌ఛార్జి ఫైర్ ఆఫీసర్ కె.వెంకటసుబ్బయ్య అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా బుధవారం స్థానిక కోట వీధిలోని హెచ్‌పీ గ్యాస్ గోడౌన్ సిబ్బందికి అగ్ని ప్రమాదాల నివారణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలు అనే అంశంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెట్రోలు బంక్‌లు, గ్యాస్ గోడౌన్‌లలో అగ్నిప్రమాద నివారణ యంత్రాలైన సీఓటు, డీసీపీ సిలిండర్లను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. గ్యాస్ లీక్ అయ్యిందన్న అనుమానం వచ్చినప్పుడు విద్యుత్ పరికరాలను ఆన్, ఆఫ్ చేయడం మంచిది కాదన్నారు. సెల్‌ఫోన్లు కూడా వినియోగించకూ డదని సూచించారు. కార్యక్రమంలో ఫైర్‌మెన్లు, హెచ్‌పీ గ్యాస్ మేనేజర్ రాము తదితరులు పాల్గొన్నారు.

అందరికీ మంచి చేశాం.. ఆదరించండి

ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

మైదుకూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి సంక్షేమ పథ కాల ద్వారా మేలు చేశారని, వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు ఓట్లు వేసి ఆదరించాలని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి కోరారు. బుధవారం మైదుకూరు పట్టణం 22వ వార్డు పరిధిలోని విలియమ్స్ నగర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసేం దుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని పిలుపుని చ్చారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కాగానే అనేక సంక్షేమ పథకాలను, కార్యక్రమా లను రూపొందించి అమలు చేశారని తెలి పారు. చంద్రబాబు అధికారంలో ఉండగా ఏ ఒక్కరికీ సెంటు స్థలం ఇవ్వలేదని పక్కా ఇల్లు మంజూరు చేయలేదని ఆరోపించారు. డ్వాక్రా మహిళలను, రైతులను, నిరుద్యోగులను మోసం చేశారని ఆరోపించారు. చంద్రబాబు మాటలను నమ్మవద్దని హెచ్చరించారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసు కుంటే అనేక కొత్త సంక్షేమ పథకాలను రూపొం దించి అమలు చేస్తారని పేర్కొన్నారు. కార్యక్ర మంలో ఎమ్మెల్యే తనయుడు శెట్టిపల్లె అశోక్‌రెడ్డి (బాబ్జి), వక్ఫ్‌బోర్డు జిల్లా చైర్మన్ మదీనా దస్తగి రి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమన్నారాయ ణరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మహబూబ్ షరీఫ్, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు కేపీ లిం గన్న, కోఆప్షన్ సభ్యులు దండు సుబ్బయ్య, ట్రాక్టర్ గౌస్, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్మయి, కార్యదర్శి ముజాఫర్, కౌన్సిలర్ వెంకటసుబ్బన్న, ఇన్‌చార్జి సొద్దల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మైనారిటీ నాయకుల ఇంటింటి ప్రచారం

మైదుకూరు మండలం అన్నలూరు పంచాయ తీలో బుధవారం వైఎస్సార్‌సీపీ మైనారిటీ నాయకులు ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వ హించారు. రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ గౌస్ లాజమ్, వక్ఫ్‌బోర్డు జిల్లా చైర్మన్ మదీనా దస్తగి రి, మైదుకూరు మున్సిపల్ వైస్ చైర్మన్ మహబూబ్ షరీఫ్ తదితరులు పంచాయ తీలోని భీమలింగాయపల్లె, అట్లూరు కొత్తపల్లె గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల వారి అభ్యున్నతి కోసం సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను రూపొం దించి పార్టీలకతీతంగా అమలు చేశారని వారు తెలిపారు. అవినాష్‌రెడ్డిని ఎంపీగా, శెట్టిపల్లె రఘురామిరెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి ముజాఫర్, జమాల్, నాయబ్‌ర సూల్, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.